# అంకితభావంతో విధులు నిర్వర్తించండి



**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 13, ప్రభాతవార్త** జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రధమ కర్తవ్యంగా భావించి పోలీసు వెల్ఫేర్‌డే నిర్వహించిన జిల్లా ఎస్పీ డాక్టర్ కే.తిరుమలేశ్వర్‌రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో అర్జీలను స్వయంగా స్వీకరించి సమగ్రంగా విని వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని భరోసా కల్పించిన ఎస్పీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచనలు అందించారు. అనధికారికంగా గైర్హాజరు అవుతూ క్రమశిక్షణను ఉల్లంఘించవద్దని హెచ్చరించారు. వృత్తిపరమైన ఆరోగ్యపరమైన సమస్యల అర్జీలపై సత్వరమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డిజార్షన్ నుంచి విధులకు తీసుకోవడం, ప్రమోషన్, బదిలీలు, సస్పెన్షన్, సర్వీసు సంబంధిత సమస్యలు, గ్రేడ్ ఇంక్రిమెంట్, డిప్యుటేషన్, భద్రత, హౌసింగ్ లోన్ సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు సంబంధిత అర్జీలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ(అడ్మిన్), సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కామాక్షితాయి సేవలో ప్రభుత్వ సలహాదారు



**బుచ్చి అక్టోబర్ 13** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ ప్రభుత్వ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్ శర్మ మరియు నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సమాఖ్య అద్యక్షులు మువ్వా ప్రసాద్ శుక్రవారం ఉదయం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు, జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారి జె.శ్రీనివాస్‌రావు, దేవస్ధాన కార్యనిర్వహణాధికారి విరుపాక్షుల గిరికృష్ణ అతిధులను ఆహ్వానించారు. స్వామి ,అమ్మవార్ల వద్ద ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. శ్రీవార్ల శేషవస్త్రంతో వారిని సత్కరించారు. స్వామి, అమ్మవార్ల ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి చిత్రపటం అందజేశారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. వీరి వెంట ఆలయ అర్చక సమాఖ్య బృందం తదితరులున్నారు.

# హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు, జరిమాన

**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 13, ప్రభాతవార్త** నగరంలోని జిల్లా కోర్టులో శుక్రవారం రోజు హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు జరిమాన విధించారు జిల్లా జడ్జి సి.యామిని. వివరాల్లోకి వెళ్తే.. ఆత్మకూరు మండలం మహిమలూరు గ్రామానికి చెందిన ముద్దాయి జయరామయ్య(50)తాను సారాయి కాస్తున్నాడని విషయాలు పోలీసులకు అందజేశాడని నెపంతో కక్షను పెంచుకుని రాత్రిపూట నిద్రిస్తున్న తోట వెంకట నరసయ్య(64)ను హత్య చేయగా ఆత్మకూరు పోలీసు స్టేషన్ నందు అప్పటి విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వైవి సోమయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం చార్జ్‌షీట్‌ను దాఖలు చేశారు. నేడు పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ తగిన సాక్షాదారాలతో కేసును రుజువు చేయడంతో ముద్దాయికి జీవిత ఖైదుతో పాటు రూ.100లు జరిమాన విధించారు. కేసు విచారణలో ప్రతిభ చూపించిన అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వైవి సోమయ్య, కోర్టు మానిటరింగ్ సబ్ ఇన్‌స్పెక్టర్, కోర్టు కానిస్టేబుల్ గంగాధర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయను జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడండి



**బుచ్చి అక్టోబర్ 13 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌర్యం కలుగకుండా చూడాలని ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు సూచించారు. అర్చకులు, సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు నవరాత్రి ఉత్సవాలలో సిబ్బందికి ఎటువంటి సెలవలు లేవని అన్నారు. భక్తులు స్వామి అమ్మవార్లను సంతృప్తి కరంగా దర్శించుకునేలా చేయాలని చెప్పారు. ఆలయ ఇఒ విరుపాక్షుల గిరికృష్ణా, ప్రధానార్చకులు ప్రసాద్‌స్వామి, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అనిల్ పేరు ఖరారు



**నెల్లూరు సిటీ, అక్టోబర్ 13, ప్రభాతవార్త** నెల్లూరు సిటీ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా ఎమ్మెల్యే అనిల్ పేరును ఎంపీ విజయసాయిరెడ్డి ప్రకటించారు. నెల్లూరు నగరంలోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ సమీక్ష సమావేశంలో సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి నగర శాసనపభ్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు. ముందుగా దివంగత నేత డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, వైసీపీ నాయకులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, నగర మేయర్ పొట్లూరు స్రవంతి, కార్పొరేటర్లు, పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన కేతంరెడ్డి వినోద్‌రెడ్డి



**నెల్లూరు సిటీ, అక్టోబర్ 13, ప్రభాతవార్త** జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రీజనల్ కోఆర్డినేటర్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్‌రెడ్డి వైసీపీలో చేరారు. నగరంలోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో వినోద్ రెడ్డి 1500మంది అనుచరులు, అభిమానులతో భారీ ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం వినోద్‌రెడ్డికి విజయసాయిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కేతంరెడ్డి వినోద్‌రెడ్డికి పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని పార్టీ పెద్దలు తెలిపారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త** జిల్లాలోని డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, విస్తరణాధికారిలు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సదరు వీడియో కాన్ఫరెన్స్ నందు ముఖ్యంగా ఈ క్రింది రెండు అంశాలపై పంచాయతీ కార్యదర్శులకు, ఇతర అధికారులకు సూచనలు జారీ చేశారు. ప్రధానమంత్రి విశ్వకర్మ, పంచాయతీ డవలప్‌మెంట్ ఇండెక్స్‌పై వివరించారు. వివిధ శాఖల వారీగా క్వశ్చన్స్‌ను పీడీఐ పోర్టల్ ద్వారా డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత శాఖల వారీగా ఫంక్షనరీస్ చే పూర్తి చేయించి సంబంధిత మండల స్థాయి అధికారులతో వెరిఫై చేయించి పీడీఐ పోర్టల్ నందు అప్‌లోడ్ చేయాలన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించటమే లక్ష్యం

**నెల్లూరు, అకో ్టబరు13 ప్రభాతవార్త-విద్య** గోఆధారిత వ్యవమసాయంతోపాటూ, ప్రకృతి వ్యవసాయాన్ని రాష్ట్రవా ్యప్తంగా విస్తరించటమే తమ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేరొ ్కన్నారు. గోఆధారిత ప్రకృతి వ్యవసాయ దారులసంఘం, మత్స్యకార సంక్షేమ సమితి, రైతు సాధికార సంస్ధల సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని స్ధానిక విఆర్‌సి మైదానంలో మూడురోజులపాటూ నిర ్వహించనున్న ప్రదర్శన , అంకాలను ప్రారంబోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని రిబ్బన్ కట్‌చేసి అమ ్మకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ ప్రదర్శనలో ఆర్గానిక్, వ్యవసాయ ఉత ్పత్తులు, మత్స్యఉప ఉత్పత్తులు నేడు ప్రదర్శన , అమ్మకాలు చేయటం సంతోషంగా ఉందన్నారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలనే ఉద్దేశ్యంతో రైతు



సాధికార సంస్థలను ఏర్పాటుచేశామని, మేలైన పంట దిగుబడి సాధించేందుకు ఈ సాధికార సంస్థల ద్వారా వారికి విలువైన సూచనలు, సలహాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటూఈ మేళాను నిర్వహించటం జరుగుతుందన్నారు. కోవిడ్ మనకు మంచి గుణపాఠం నేర్పిందని, ప్రజల్లో ఆహారంపై అవగాహన కూడా పెరిగిందన్నారు. డ్రైఫ్రూట్స్, మిలెట్స్, చిరు దాన్యాలు, సేంద్రీయ సాగు తదితరాలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో సే ంద్రీయ పంటలను ప్రత్సో హించేందుకు కూడా అనేక కార్యక్రమాలు చేపట్టమమని తెలిపారు. అనంతరం ప్రదానమంత్రి సూక్షాహార శుద్ది పరిశ్రమల క్రమబద్దీకరణ పదఖం కింద అల్లూరి చంద్రశేఖర్‌రాజుకు రూ.3.5 లక్షల రూపాయల సబ్సీడీతోపాటూ రూ.10 లక్షల రుణమంజూరు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమార స్వామి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, శ్రీకాంత్, ప్రదీప్‌కుమార్, తదితరులు పాలొ ్గన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు

**జలదంకి, అక్టోబర్13, ప్రభాతవార్త:** వేంజర్ పంచాయతీలైన ఆనాలుగు గ్రామాలలోనే రెవెన్యూపరమైన సమస్యలు అదికంగ వున్నట్టు గుర్తించామని అలా ఎందుకు అన్నదానిపై విశ్లేషించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కూర్మనాద్ పేర్కొన్నారు. జలదంకి సచివాలయాల ప్రాంగణంలో శుక్రవారం మండలస్తాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగ మండలపరిదిలోని గ్రామాలనుంచి తరలివచ్చిన ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. అందిన వినతులను సంబందిత అదికారుల ముందుంచి వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈప్రత్యేత గ్రీవెన్స సెల్‌కు సంబందించి ముందుగానే అదికారులు మండలంలో టాంటాం చేయించారు. ఫలితంగ వేదిక ప్రాంగణం ఉదయంనుంచే అర్జీదారులతో కిక్కిరిసిపోయింది. ఆయా అర్జీదారులనుంచి అందిన సమస్యలను ఆన్‌లైన్ రిజిస్టర్ చేసిన అనంతరం కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. అందిన అర్జీలను ఆయన పరిశీలించి కారణాలను అడిగితెలుసుకున్నారు. ఉదయం పదిగంటలకు ప్రారంభమైన కార్యక్రమం మద్యాహ్నం వరకు సాగింది. కాలాతీతం అవుతున్న వైనాన్ని గుర్తించిన అదికారి రిజిస్టర్ లేకుండానే నేరుగ వచ్చి అర్జీలు సమర్పించాలని కోరారు. దీంతో



అర్జీదారులు క్యూకట్టారు. నీర్ణీత సమయంలో అందుకోని అనంతరం ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడారు. నిర్వహించిన అర్జీలదినోత్సవానికి మంచి స్పందన కనిపించింది. అయితే అదికంగ జలదంకి, గట్టుపల్లి, చినక్రాక, బ్రాహ్మణక్రాక పంచాయతీల పరిధిలో ఎక్కువగ రెవెన్యూపరమైన సమస్యలు వున్నట్లు గుర్తించాము ఆయా గ్రామాలలోనే సమస్యలు తిష్టవేశాయి అన్నదానిపై మరోమారు అదికారులతో గ్రామ సభలు ఏర్పాటుచేసి పరిష్కారిస్తామని వివరించారు. రెవెన్యూ సమస్యలను శాశ్వతంగ పరిష్కరించాలనే అక్ష్యంతో ప్రభుత్వం జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష కార్యక్రమం ద్వారా భూములు రీసర్వే చేపట్టినట్లు తెలిపారు. గ్రామాలలో మ్యుటేషన్లు, ఎఫ్‌లైన్ సర్వే, వెబ్‌ల్యాండ్‌లో లోటుపాట్లు సరిచేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామ స్తాయిలో సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతోనే మండల కేంద్రాలలో ముందుగానే షెడ్యూలు ప్రకటించి ప్రతి బుదవారం, శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. జిల్లా కేంద్రానికి రాలేని ప్రజల సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించేందుకు మండల కేంద్రాలలో ఈకార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఫలితంగ ఈరోజు 126 అర్జీలు వచ్చాయని వాటికి నిర్ణీత గడువులో పరిష్కరిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో కావలి ఆర్.డి.ఒ శీనానాయక్, జట్.పి.సి.ఇ.ఒ చిరంజీవి, డి.పి.ఒ సుస్మిత, డి.ఆర్.డి.ఎ, డ్వామా, హౌసింగ్ పి.డి.లు సాంబశివారెడ్డి, వెంకట్రావు, నాగరాజు, సి.పి.ఒ ఎ.ఎస్ రాజు ,సర్వే రికార్డుల ఎడి హనుమాన్ ప్రసాద్, జిల్లా రిజస్ట్రార్ బాలాంజనేయులు, ఆర్.టి.సి ఆర్.ఎం శేషయ్య, డిప్యూటి కమీషనర్ లేబర్ వెంకటేశ్వరరావు, డి.టి.సి చందర్, డి.ఎస్.ఒ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్, ఆర్ అండ్‌బి, విద్యుత్ ఎస్.ఇలు ఎస్.సి, ఎస్.టి, బి.సి సంక్షేమాదికారులతో పాటు పలువురు జిల్లా అదికారులు జలదంకి తహసిల్దార్, పద్మావతి, ఎం.పి.డి.ఒ శ్రీధర్, ఎం.ఇ.ఒ శ్రీధర్ అన్నిశాఖల అదికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# శిశు గృహ, బాలసదనం సందర్శించిన పద్మావతి

**నెల్లూరుటౌన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** నెల్లూరులోని బాలసదనం శిశుగృహ కేంద్రాలను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో అందుతున్న పౌష్టికాహారాన్ని స్వయంగా పర్యవేక్షించారదు. మహిళా శిశు సంరక్షణ పథకం నందు నిర్వహించబడుతున్న శిశుగృహ, బాలసదనంలను సందంర్శించి శిశు గృహ నందు ఉన్న పిల్లల్ని వారి దత్తత ప్రక్రియ గురించి అడిగి తెలుసుకుని పిల్లల బరువు, టీకాలు, వ్యాక్సిన్ ట్రైంకు పిల్లలకు ఆరోగ్య కార్యకర్తలు ఇస్తున్నారా అని రికార్డులు పరిశీలించారు. అనంతరం బాలసదనంలోని అందరూ చదువుకోవాలని, బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. స్కూల్‌లో కానీ, హోంలో కానీ ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురండన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీయస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.హేనసుజన, జిల్లాల బాలల సంరక్షణ అధికారి బి.సురేష్, చిల్డ్రన్ హోం సూపరింటెండెంట్ లక్ష్మీభాయి, చిల్డ్రన్ హోం సిబ్బంది, బాలసదనం సిబ్బంది పాల్గొన్నారు.



# పాఠశాలల్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సెలవులు అమలు చేయాలి

**నెల్లూరు, అక్టోబరు13 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలోని అన్నీ ప్రభుత్వ, ప్రయివేట్, కార్పోరేట్ పాఠశాలల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత సెలవులను అమలు చేయ్యాలని రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ కమిషణ్ సభ్యులు బి.పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక రావూస్ డిగ్రీ కళాశాలలో జిల్లా విద్యాశాఖ, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలతో బాలల హక్కులు, చాట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రయివేట్ పాఠశాలల్లో చదుకు కుంటున్న విద్యార్థులు ఎన్నో విధాలుగా వారి హక్కులను కోల్పోవాల్సి వస్తుందని, దీనిపై తమకు లెక్కకు మంచిన ఫిర్యాదులు నిత్యం వస్తున్నాయన్నారు. ఇటువంటి పాఠశాలల జాబితాను తయారు చేసి ప్రభుత్వానికి అందించనున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి నెల రెండవ శనివారం, ప్రతి ఆదివారం, పండుగలు, తదితర సమయాల్లో తప్పక సెలవులు ఇవ్వాలన్నారు. అనేక పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు సెలవుదిన్నాల్లో ప్రత్యేక తరగుతు నిర్వహించటం తామే స్వయంగా పరిశీలించటం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు ఎవ్వరైనా తగిన ఆధారాలతో తమను సంప్రదిస్తే ఆయా పాఠశాలల గురి ్తంపును రద్దుచేసేందుకు సిపార్సు చేస్తామన్నారు. ప్రతి పాఠశాలలో సిసి కెమెరాలు ఏర్పాటుచేయ్యాలని, ప్రతి విద్యార్థి ఆరోగ ్యంగా ఉండేందుకు క్రీడా సమయాన్ని కేటాయించాలన్నారు. ఇరుకు గదులు, రోడ్డు సదుపాయం లేని ప్రాంతాల్లో పాఠశాలలు ఎట్టి పరిస్థితుల్లో నిర్వహించకూదన్నారు. ఎవ్వైనా ఫిర్యాలు ఉంటే 1098కు కాల్‌చేయ్యాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి గంగా భవాని మాట్లాడుతు కమిషన్ సూచించిన అన్ని అంశాలు జిల్లాలో పటిష్టంగా అమలు జరిగేలా చూస్తామన్నారు. వీటి అమలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిరుపాలు, జిల్లా చైల్డ్‌ప్రొటెక్షన్ రైట్స్ అధికారులు సురేష్, కవిత తదితరులు పాల్గొన్నారు.




# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి

**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా అమలు చేయాలని వైద్య సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా అధికారులు, సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు.

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక కోడూరుపాడు, ఎన్టీఆర్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను కమీషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ రకాల వైద్య



సేవలను కమీషనర్ పర్యవేక్షించారు. నగర వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో కార్యదర్శులు, వాలంటీర్ల సారధ్యంలో ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలను తెలుసుకొని వైద్య సేవలు అవసరమైన వారికి టోకెన్లు అందించామని కమీషనర్ తెలిపారు. వైద్య శిబిరాల్లో పరీక్షలు, వైద్య సేవలు, ఉచితంగా మందులు అందజేస్తున్నామని కమీషనర్ వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు అమలుకు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ప్రణాళికబద్ధంగా నిర్వహించాలని జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వైద్య సదుపాయాలు అవసరమైన అందరికి చేరువయ్యేలా సిబ్బందిఅంతా కృషి చేయాలని కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వార్డు ఇన్‌ఛార్జీలు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ శర్మద, ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ వెంకట రమణ, డీపీఆర్‌ఓ ప్రసాద్, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి హయాంలో గుడిపల్లి కాలువ అభివృద్ధి శూన్యం



**బుచ్చి అక్టోబర్ 13ప్రభాతవార్త** వైసిపి హయాంలో అభివృద్ధి శూన్యం అని జనసేన జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ ఆరోపించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని ఖాజనగర్‌లో గుడిపల్లి కాలువను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రతిపక్షాలను విమర్శించడం తప్ప మరొకటి లేదని అన్నారు. మండలంలో ఎక్కడ చూసినా రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్నారు. ప్రతిపక్షనేతలను వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారు తప్ప. గ్రామాలలో మీరు చేసిన అభివృద్ధి శూన్యమని ఎద్దేవ చేశారు. కోవూరు నియోజకవర్గంలో మీరా లేకా మీ కుమారుడా అభ్యర్థి చెప్పాలని అన్నారు. మాపార్టీ 175 స్దానాలలో పోటీ చేస్తుందో లేక ఎన్ని స్దానాలలో పోటి చేస్తుందో మీకు దేనికని ఆయన ప్రశ్నించారు. 2021 లో అప్పటి మంత్రి అనీల్‌కుమార్‌యాదవ్ గుడిపల్లి కాలువకు కోటి రూపాయాలు మంజూరు చేసినట్లు ప్రకటించారు. గుడిపల్లి కాలువ ఎక్కడ అభివృద్ధి జరిగిందో తెలియజేయాలని అన్నారు. మరలా గత మూడు నెలలు క్రితం మరోసారి మీటింగ్ పెట్టి గుడిపల్లి కాలువకు కోటి రూపాయాలు మంజూరు అయిందని చెబుతున్నారు. నిధులు మంజూరు చేశారని చెబుతారతప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెంలో మీకు అనుకూలమైన నాయకులకు అవసరమైన చోట అభివృద్ధి చేశారు తప్ప మరో చోట అభివృద్ధి చేయలేదని విమర్శించారు. మరో 5నెలలో ఎన్నికలు రాబోతున్నాయి. ఈ కొద్ది సమయంలో అయినా మీరు అభివృద్ధి చేయండి అని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృత్యులోయగా మారిన కావలి-ఉదయగిరి రహదారి

**కావలి రూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త** ప్రక్కనున్న జిల్లాలకు వెళ్లే కావలి-ఉదయగిరి రహదారి మృత్యు లోయగా మారిందని, ఈ లోయలో పడి ఎందరో చనిపోయినా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పట్టించుకున్న పాపానపోలేదని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తెలిపారు. కావలి 29వ వార్డు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ జానీతో కలిసి శుక్రవారం మృత్యు లోయగా మారిన కావలి-ఉదయగిరి రోడ్డు వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడారు. కావలి నుండి ఉదయగిరి మీదుగా ప్రక్క జిల్లాలకు వెళ్లే ప్రధాన రహదారి మీద మున్సిపల్ వాటర్ హెవీ పైప్‌లైన్ వేయడానికి లోయలా తవ్వి వదిలేశారన్నారు. ఈ లోయలో పడి కొందరు ప్రాణాలు కోల్పోయారని స్థానికులు నా దృష్టికి తీసుకొచ్చారన్నారు. అక్కడ ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నా గత ఆరు నెలలుగా ఎమ్మెల్యే కానీ, మున్సిపల్ కమిషనర్ కానీ, ఆర్‌అండ్‌బి అధికారులు కానీ పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలిని కనకపట్నం చేస్తానని చెప్పడం తప్ప చేసింది శూన్యమన్నారు. తుమ్మలపెంట రోడ్డు కూడా వేయలేదన్నారు. చిన్నచిన్న గుంతలు కూడా పూడ్చలేని అసమర్థుడుగా మిగిలిపోయాడని దుయ్యబట్టారు. రాబోయే పది రోజుల్లో ఈ గుంటలు పూడ్చకపోతే జనసేన పార్టీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గుంతలను చూసి ఎమ్మెల్యే సిగ్గు తెచ్చుకునే విధంగా మేమే పూడ్చడం జరుగుతుందని తెలిపారు. జనసేన నాయకులు సమ్మును వెంకట సుబ్బయ్య, జానీ, సుధీర్, ఆలా శ్రీనాథ్, మల్లి, రాజు, షమ్మి, జిలానీ, వెంకీ, ప్రవీణ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## టీం సేవియర్స్ భారీ రక్తదాన శిబిరాలు




**కావలి రూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త** జాతీయ రక్తదాన దినోత్సవాలను పురస్కరించుకొని టీం సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా బ్లడ్ డ్రైవ్ పేరుతో నిర్వహించిన రక్తదాన శిబిరాలలో భారీ స్థాయిలో 600 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఏకకాలంలో కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రం, విశ్వోదయ ఇంజనీరింగ్ కళాశాల, కడనూతల ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాలలో 600 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఏకకాలంలో 600 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, అభయం స్వచ్ఛంద సేవా సంస్థ, రెడ్‌క్రాస్ యోగా కేంద్రం, కావలి రోటరీ క్లబ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది, జనవిజ్ఞాన వేదిక కావలి శాఖ సహకారం అందించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడుతూ గత సంవత్సరం టీం సేవియర్స్ ఒకే రోజు 370 యూనిట్ల రక్తం సేకరించి రాష్ట్ర గవర్నర్ నుండి బంగారు పతకం పొందారన్నారు. ఈ సంవత్సరం వారి రికార్డును వారే అధిగమించి ఒక్క రోజులో 600 యూనిట్లకు పైగా రక్తం సేకరించారని తెలిపారు. టీం సేవియర్స్ అధ్యక్షులు ఎన్.ప్రణీత్ మాట్లాడుతూ మెగా రక్త సేకరణకు సహకరించిన కళాశాలల యాజమాన్యాలకు, స్వచ్ఛంద సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ నళిని పద్మ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు దామిశెట్టి సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, కె.హరినారపరెడ్డి, అభయం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఇవియస్, రెడ్‌క్రాస్ యోగ కేంద్ర నిర్వాహకులు జనార్దన్ గురూజీ, కావలి రోటరీ క్లబ్ అధ్యక్షులు దినేష్, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు పి.జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

## మోపూరు శ్రీ చైతన్యలో ముందస్తు దసరా వేడుకలు



**అల్లూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త** దసరా నవరాత్రి పర్వదినాలను పురస్కరించుకుని నార్తుమోపూరు శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం హైస్కూలులో విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం ముందస్తు దసరా వేడుకలను నిర్వహించారు. అమ్మవారు శక్తి రూపాలతో విద్యార్థుల వేషధారణలు, సాంప్రదాయ నృత్యాలతో వేడుకలు జరిగాయి. కరస్పాండెంట్ శివకుమార్ మాట్లాడుతూ దసరా పర్వదినాన్ని వివరిస్తూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా మహోత్సవాలను ప్రజలందరూ సుఖ సంతో షాలతో జరుపుకోవాలని తెలిపారు. డైరెక్టర్ ఖాజారంతుల్లా, విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు కోసం మసీదులో ప్రార్ధనలు



అల్లూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరగా విడుదల కావాలని శుక్రవారం ఇస్కపల్లి పంచాయతీలోని ఇస్లామాబాద్ కాలనీ మసీదు వద్ద టిడిపి నేత బీద గిరిధర్ ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఈ సందర్భంగా బీద గిరిధర్ మాట్లాడుతూ మా అధినేత చంద్రబాబునాయుడు జైలు నుండి త్వరగా విడుదల కావాలని, ఆయన ఆరోగ్యం కుదుటపడాలని, రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసుల నుండి కడిగిన ముత్యంలా రావాలని మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు జరిపామన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండల మైనార్టీ అధ్యక్షులు నజీర్‌బాషా, నీలపురెడ్డి హరీష్‌కుమార్‌రెడ్డి, అలగర రమణయ్య, చెంతాటి రాజశేఖర్‌బాబు, ఆరూన్‌సాహెబ్, అల్లూరు మండలంలోని ముస్లిం పెద్దలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి సంపూర్ణ వైద్యం



**అనంతసాగరం, అక్టోబర్13, ప్రభాతవార్త:** ప్రతి కుటుంబానికి ఒక్కరూపాయి ఖర్చు లేకుండా సంపూర్ణ వైద్యం ప్రతి ఇంటికి అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడాలేని విధంగా ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జెసిఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సోమశిలలో ఎంపిడిఒ ఎ.మధుసూధన్‌రావ్ ఆధ్వర్యంలో శుక్రవారం జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరంలో 473 మందికి వైద్యప రిక్షలు నిర్వహించారు. వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య, వైసిపి నాయకులు గుండుబోయిన ఈశ్వరయ్య, గుండుబోయిన కృష్ణయ్య, పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



**సైదాపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త** ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు సురక్షితమైన ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని తుమ్మలతలుపూరు గ్రామంలో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ తుమ్మలతలుపూరు గ్రామ విలేజ్ క్లీనిక్ పరిధిలో ఉన్న సుమారు 478మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును 81 వయసు కలిగిన వృద్దులు కూడా వినియోగించుకోవడం సంతోషకరమని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంల మండల ఏవో పురుషొత్తం శివకుమార్, గ్రామ సర్పంచ్ హరిత, ఎంపీటీసీ వైద్యులు జనార్ధన్, శ్రావణి, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## తెల్లరాయి తవ్వకాలపై విజిలెన్స్అధికారులు దాడులు



**సైదాపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో ఉన్న ప్రభుత్వ పట్టా భూముల్లో అక్రమంగా నిర్వహిస్తున్న తెల్లరాయి తవ్వకాలపై జిల్లా విజిలెన్స్ అధికారులు శుక్రవారం తెల్లవారుజామున దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రెండు ఇటాచి మిషన్‌లను స్వాధీనపరుచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మైనింగ్ విజిలెన్స్ ఏడీ ఎం.బాలాజీ నాయక్ మాట్లాడుతూ మండల పరిధిలోని చాగనం గ్రామ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా యంత్రాలతో తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్న వాహనాలపై దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో రెండు ఇటాచి మిషన్‌లను స్వాధీనం చేసుకుని స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించామని తెలిపారు. అక్రమంగా తెల్లరాయి తవ్వకాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో రాయల్టీ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీనేత మృతి-పలువురి సంతాపం



**వలేటివారిపాలెం సెప్టెంబరు 24, ప్రభాతవార్త** మండలంలోని అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నేత దేగా బ్రహ్మయ్య (57) గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈయన గుంటూరు వైద్య శాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న అయ్యవారిపల్లె సర్పంచ్ దేగా బుజ్జి, చండి సర్పంచ్ ఇరపని సతీష్ వైసీపీ నేతలు కుంబాల క్రాంతికుమార్, కొండసముద్రం డీలర్ బాబులతోపాటు పలువురు సంతాపం ప్రకటించారు.

## పాఠశాలకు 10వేలు విరాళం



**వలేటివారిపాలెం అక్టోబరు 13, ప్రభాతవార్త** మం డలంలోని నలదలపూరు గ్రామానికి చెందిన అత్తోటి రంగ స్వామి రూ.10వేలును ఉన్నతపాఠశాల ప్రధానోపాద్యాయునికి విరాళంగా అందచేశారు. విద్యార్దులకు రక్షిత మంచి నీటిసౌకర్యం నిమిత్తం ఈ మొత్తాన్ని అందచేసినట్లు ప్రధానోపాధ్యాయులు బి.మాధవరావు తెలిపారు.

## చంద్రబాబుకు మెరుగైన వైద్యం చేయించాలి



**కలిగిరి, అక్టోబర్13, ప్రభాతవార్త;** అక్రమంగా రాజమండ్రి జైల్లో పెట్టి చంద్రబాబు అనారోగ్యానికి కారణమైనారని ఇప్పటికైనా చంద్ర బాబుకు మెరుగైన వైద్యంకోసం సూఫర్ స్పెషాలిటీ వైద్యశాలకు తీసు కుపోవాలని ఉదయగిరి టిడిపి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. చంద్రబాబుకు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఈప్రభుత్వం సరైన వసతులు కల్పించలేదన్నారు. 40సంవత్సరాలు రాజకీయాల్లో 15సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన 73సంవత్సరాల వయ సున్న బాబునుఈ వయస్సుల్లో ఇబ్బందులు పెట్టడం మంచిదికా దన్నా రు. ఇప్పటికే బాబు 5కిలోల బరువు తగ్గినందున ఆయనకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే భాద్యత వహించాలన్నారు. చంద్రబాబు ప్రజాక్షేత్రంలో తిరుగుతుంటే ఎక్కడ ప్రభుత్వం ఇబ్బందులు వస్తా యనే కుట్రతో బాబును 34రోజులుగా జైల్లోపెట్టి ఇబ్బందులు పెడుతున్నారని రామారావు ఆవేదన వ్యక్తంచేశారు.

## వేటర్నరీ ఫాలిటెక్నిక్ కళాశాలలో అమృత కళశ ర్యాలీ

**రాపూరు, అక్టోబరు13ప్రభాతవార్త** రాపూరుకు సమీపంలోని బోజ్జనపల్లి గ్రామం వద్ద వున్న శ్రీ వెంకటేశ్వరా పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం మన మట్టి మన దేశం కార్యక్రమంలో బాగంగా కళాశాల ఆధ్యాపకులు, విద్యార్దులు, కళశంలో మట్టి, బియ్యంపోసి ర్యాలీ చేశారు. కళశ యాత్రతో పాటు ఖాధీ మహోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరు ఖాధీ దుస్తులు దరించాలనినినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఇందిర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలోఆధ్యాపకులు డాక్టర్ శ్రీహరి, చంద్ర, సిబ్బంది విశాలీ, గురవయ్య, భాస్కర్, రమణయ్య, విద్యార్దులు తదితరులున్నారు.

## నేడు బుచ్చిలో ఉదయం 9 నుండి విద్యుత్ కోత

**బుచ్చి అక్టోబర్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం సబ్‌స్టేషన్ పరిధిలోని ఉదయం 9 గంటల నుండి మధ్యహ్నం 11.30 నిమిషాల వరకు విద్యుత్‌కి అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఇ సురేష్ తెలిపారు. సబ్‌స్టేషన్ మెయిన్‌టెన్స్ కారణంగా విద్యుత్‌కి అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రజా ఆరోగ్యానికి రక్ష..జగనన్న ఆరోగ్య సురక్ష



**జోరేపల్లి(రాపూరు), అక్టోబరు13ప్రభాతవార్త** రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని రాపూరు మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ పాపకన్ను దయాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాపూరు మండలంలోని జోరేపల్లి సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు, గ్రామ నాయకుడు తలుపూరు రాఘవ రెడ్డిలతో కలసి ఆరోగ్య సురక్షలో వైద్యం పొందిన వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరి ఆరోగ్యం కోసం వారి ఇంటి వద్దకే సిబ్బంది వెల్లి వైద్య పరిక్షలను నిర్వహించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి ప్రతి ఒక్కరికి వారి ఇళ్లవద్దే వైద్య సేవలను, వైద్య పరిక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీ నారాయణ రెడ్డి, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి, మండల వైసిపి నాయకుడు కోప్పల లీలా మోహన్ రెడ్డి, మాదమాల శ్రీహరి రెడ్డి, యంపీడీఓ అప్పాజీ, మండల విద్యాశాఖాధికారి 2 జిలానీ భాషా, యంపీడీఓ అప్పాజీ, వేపినాపి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సూర్య ధర్మేంద్ర, డాక్టర్ ప్రమీలా రాజకుమారి, డాక్టర్ అంజలీ, గైనకాలజిస్ట్ డాక్టర్ మమత, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మధుసూధన్ రావు, సచివాలయం ఆరోగ్య కార్యకర్త పద్మ, పంచాయితీ కార్యదర్శి చెంచయ్య, విఆర్ఓ జనార్ధాన్, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఒట్టూరు గ్రామంలో బాబుతో నేను



**కావలి రూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ ఒట్టూరు గ్రామంలో శుక్రవారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ ఆధ్వర్యంలో బాబుతో నేను అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబుతో నేను అనే కరపత్రాన్ని అందజేసి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్ట్ విధానాన్ని, టిడిపి నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడుల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆవుల రామకృష్ణ మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే రానున్న ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం వుందని తెలిపారు. కావలి రూరల్ మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మ తులసి మృతదేహం వద్ద నివాళులర్పించిన శారద



**కావలి రూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త** కావలి పాతవూరు మున్సిపల్ హైస్కూలు ప్రధానో పాధ్యాయిని పద్మ తులసి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె మృతదేహాన్ని శుక్రవారం విశ్రాంత ప్రధానో పాధ్యాయిని, ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## ఎస్ఈబీ స్టేషన్ ముందు బాధితుడి ఆవేదన



ఇందుకూరుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త ముదివర్తిపాలెం గ్రామానికి చెందిన యువకుడు రవిచంద్ర ఎస్ఈబీ స్టేషన్ ముందు నిరసన తెలియజేస్తూ మీడియాతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా ట్రాక్టర్ నడిపి జీవనం సాగిస్తున్నాడని, నెల్లూరు ఏఈఎస్ స్క్వాడ్ ఎస్సై తన వద్ద నెలకు రూ.10వేలు చొప్పున కట్టించుకుంటూ ఎస్ఈబీ అధికారులకు రూ.7వేలు చొప్పున కట్టిన కూడా నా ట్రాక్టర్‌పై అక్రమంగా కేసు నమోదు చేశారని సదరు బాధితులు వాపోయారు. ఈ విషయాలపై ఎస్ఈబీ సీఐ బాలకృష్ణను వివరణగా కోరగా పొంతనలేని సమాధానం ఇవ్వడం కొస మెరుపు. ఇకనైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఎస్ఈబీ అధికారులపై దృష్టి పెట్టి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సదరు బాధితులు వాపోయారు. నెల్లూరు ఎస్ఈబీ ఎస్సై ప్రభాకర్ తనను ఫోన్లలో బెదిరిస్తున్నాడని తనకు రక్షణ కల్పించాలని కోరారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ అవినీతి అదికారులపై ఉక్కుపాదం మోపాలని బాధితులు కోరారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు నరసాపురం విద్యార్థులు



**ఇందుకూరుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త** మండలంలోని నరసాపురం పాఠశాల విద్యార్థులు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ సెలక్షన్స్ యందు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారు. ఎం.మస్తానమ్మ అండర్-17 లో 200మీటర్లు ప్రథమ స్థానం సాధించింది. పి.అమూల్య 400 మీటర్లు, 800 మీటర్లలో ప్రథమ స్థానం సాధించింది. అండర్-14 ఇయర్స్ యందు పి.ఇందు లాంగ్‌జంప్, హైజంప్ యందు ప్రథమ స్థానం సాధించారు. వీరిని పాఠశాల స్కూల్ మేనేజ్‌మెంట్ చైర్మన్ ఎం.సంతన్‌కుమార్, నరసాపురం గ్రామ సర్పంచ్ టి.సురేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్‌ను, విద్యార్థులను అభినందించారు.

## ఆటోని దొంగిలించిన మళ్లీ శ్రీను అరెస్ట్

**కావలి రూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని బుడమగుంట కాలనీకి చెందిన కడనూతల జయరాజ్‌కుమార్ ఆటోని దొంగిలించిన కేసులో అదే కాలనీకి చెందిన మళ్లీ శ్రీనుని అరెస్ట్ చేయడం జరిగిందని కావలి రూరల్ పోలీసులు తెలిపారు. రూరల్ పోలీసుల సమాచారం మేరకు బుడమగుంట గిరిజన కాలనీకి చెందిన మళ్లీ శ్రీను(మట్టోడు) అదే కాలనీకి చెందిన కాకర్ల మహేంద్ర, కాకర్ల మహేష్‌లతో కలిసి ఈ నెల 10వ తేది రాత్రి కడనూతల జయరాజ్‌కుమార్ ఆటోను దొంగిలించాడని కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేశారు. శుక్రవారం మళ్లీ శ్రీనును బుడమగుంట క్రాస్‌రోడ్డు వద్ద అరెస్ట్ చేసి అతని వద్ద వున్న 3 లక్షల రూపాయలు విలువ చేసే ఆటోను స్వాధీనం చేసుకొని ముద్దాయిని రిమాండ్‌కు పంపారు.

## మోడల్ స్కూల్లో దశరావేడుకలు



**కలిగిరి, అక్టోబర్13, ప్రభాతవార్త;** కలిగిరి ఎపి మోడల్ స్కూల్లో ముందస్తు దశరా వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈవేడుకలకు విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి వివిధ రాకాల ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మరికొందరు విద్యార్దులకు దశరా వేషధారణలు, మహిషాసుర వద లాంటి కార్యక్రమాలు చేయించారు. అనంతరం ఇటీవల నిర్వహించిన ఎఫ్.ఎ 2 పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్దులకు ప్రశంశా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ శ్రీను, సహ ఉపాద్యాయులు, ఉపాద్యాయేతర శిబ్బంది, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ విజేత యన్నాబత్తిన భావన



**బిట్రగుంట, అక్టోబరు 13 ప్రభాతవార్త** న్యూఢిల్లీలో ఈ నెల 9 నుంచి 11వ తేది వరకు జాతీయ స్థాయిలో జరిగిన ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ఫైర్‌లో బోగోలు మండలం విశ్వనాధరావుపేట బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని యాన్నాబత్తిన భావనకు అవార్డు లభించినట్లు ఆ పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు గంగాధర్ తెలిపారు. సైన్స్ ఫైర్‌లో ఫార్మర్ ఫ్రెండ్లీ స్టిక్ అనే పరికరాన్ని తయారు చేసినందుకు జాతీయ స్థాయిలో తమ పాఠశాల విద్యార్థినికి ఈ అవార్డు లభించినట్లు తెలిపారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయిలో ఈ విద్యార్థినికి అవార్డు దక్కినట్లు తెలిపారు. భావన తండ్రి ఒక సామాన్య రైతు అని తెలిపారు. రాత్రి వేళలలో పొలాలకు వెళ్లే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి తండ్రికి భావన చెప్పేదని తెలిపారు. తండ్రి చెప్పిన విధంగా సైన్స్ ఉపాధ్యాయరాలు ఉప్పాల విజయలక్ష్మి ద్వారా విషపూరిత జంతువుల వల్ల, తెగిపడిన ఎలక్ట్రికల్ వైర్ల వల్ల ప్రమాదాలు జరగకుండా ఈ పరికరాన్ని తయారు చేసి అవార్డు పొందడం గర్వించదగ్గ విషయమన్నారు. యన్నాబత్తిన భావనకు అవార్డు రావడం పట్ల జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపిపి మేకల సుజాత, ఎంపిటిసిలు మద్దిబోయిన పద్మ, ఎ.కె. సుందర్‌రాజ్, సర్పంచ్ గందూరు మంజుల, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆర్ఎస్ఆర్‌లో మెగా రక్తదాన శిబిరం




**బిట్రగుంట, అక్టోబరు 13 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో కావలి రెడ్‌క్రాస్, కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. కళాశాలలో ఇప్పటి వరకు 45 క్యాంప్‌లు నిర్వహించి 2 వేల 300 యూనిట్లు రక్తదానం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ సిబ్బంది శేఖర్, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, పద్మలతో పాటు కళాశాల ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఎ.కిరణ్‌కుమార్, వై.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాధరావుపేటలో జగనన్న సురక్ష




**బిట్రగుంట, అక్టోబరు 13 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని బిట్-1 సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గందూరు మంజుల ప్రారంభించారు. ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులతో పాటు జనరల్ ఫిజీషియన్, నేత్ర వైద్యురాలు పాల్గొని రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక విలువలతో కూడుకున్న ఆహారంపై స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, వైసిపి నేత గందూరు శ్రీనివాసులు, వార్డు సభ్యులు, వాలంటీర్లు, గృహ సారధులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రానికి కాండ్ర సతీష్‌నాయుడు వితరణ

**బిట్రగుంట, అక్టోబరు 13 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆదరణ కేంద్రానికి శుక్రవారం 15 వేల రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులను కాండ్ర సతీష్‌నాయుడు వితరణగా అందజేశారని ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావు తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి ప్రతి నెల ఆదరణ కేంద్రంలోని అనాధలకు క్రమం తప్పకుండా నిత్యావసర వస్తువులు అందజేయడం పట్ల దాతకు సింహాద్రిరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం సభ్యులు పీట్ల ప్రత్యూష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృత్యులోయగా మారిన కావలి-ఉదయగిరి రహదారి

**కావలి రూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త** ప్రక్కనున్న జిల్లాలకు వెళ్లే కావలి-ఉదయగిరి రహదారి మృత్యులోయగా మారిందని, ఈ లోయలో పడి ఎందరో చనిపోయినా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పట్టించుకున్న పాపానపోలేదని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తెలిపారు. కావలి 29వ వార్డు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ జానీతో కలిసి శుక్రవారం మృత్యు లోయగా మారిన కావలి-ఉదయగిరి రోడ్డు వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడారు. కావలి నుండి ఉదయగిరి మీదుగా ప్రక్క జిల్లాలకు వెళ్లే ప్రధాన రహదారి మీద మున్సిపల్ వాటర్ హెవీ పైప్‌లైన్ వేయడానికి లోయలా తవ్వి వదిలేశారన్నారు. ఈ లోయలో పడి కొందరు ప్రాణాలు కోల్పోయారని స్థానికులు నా దృష్టికి తీసుకొచ్చారన్నారు. అక్కడ ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నా గత ఆరు నెలలుగా ఎమ్మెల్యే కానీ, మున్సిపల్ కమిషనర్ కానీ, ఆర్అండ్‌బి అధికారులు కానీ పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలిని కనకపట్నం చేస్తానని చెప్పడం తప్ప చేసింది శూన్యమన్నారు. తుమ్మలపెంట రోడ్డు కూడా వేయలేదన్నారు. చిన్నచిన్న గుంతలు కూడా పూడ్చలేని అసమర్థుడుగా మిగిలిపోయాడని దుయ్యబట్టారు. రాబోయే పది రోజుల్లో ఈ గుంటలు పూడ్చకపోతే జనసేన పార్టీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గుంతలను చూసి ఎమ్మెల్యే సిగ్గు తెచ్చుకునే విధంగా మేమే పూడ్చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సమ్మును వెంకట సుబ్బయ్య, జానీ, సుధీర్, ఆలా శ్రీనాధ్, మల్లి, రాజు, షమ్మి, జిలానీ, వెంకీ, ప్రవీణ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతికి నూరు పిటీషన్లు పంపిన ధర్మవరం

**నెల్లూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్టు చేయడమే కాకుండా జైల్లో ఆయనకి ప్రాణ, ఆరోగ్యాలకు హాని కలుగుతోందని తక్షణమే ఆయన ఆరోగ్య రీత్యా జెడ్‌ప్లస్ భద్రతను పెంచి సరైన వైద్యాన్ని అందించాలని రాష్ట్రపతి ముర్ముకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు శుక్రవారం నగరంలోని కలెక్టర్ కార్యాలయ సమీపాన ఉన్న ప్రధాన పోస్టాఫీసులో 100 పిటీషన్లు స్పీడు పోస్టు ద్వారా పంపారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ చంద్రబాబు ప్రస్తుతం తీవ్రమైన ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాడని ఆయనను కాపాడాలని రాష్ట్రపతి ముర్ముకి పిటీషన్లు పంపినట్లు తెలిపారు. బాబు ఆరోగ్యం సరిగా లేదని జైలు అధికారులకి తెలిపినా సకాలంలో వైద్యాన్ని అందించడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమ నాయకుడికి జైల్లో సరైన వసతులు లేక ఇప్పటికే చర్మవ్యాధుల బారిన పడ్డాడని, డీహైడ్రేషన్‌తో మూత్రపిండాలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే ఈ విషయంలో మీరు కలుగచేసుకుని ఆయనకు అన్నివిధాలా రక్షణ కల్పించాలని కోరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్, కల్వకుంట భాస్కర్, ఆర్కాట్ శ్రీనివాసులు, కంచి క్రిష్ణ, సిద్ధకళాచారి, పొంగావనం శివ, కె సుదా, మురళీరెడ్డి, సాయిక్రిష్ణ, మస్తాన్, విజయ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి ముందస్తు సంబరాలు

**దగదర్తి అక్టోబర్ 13 ప్రభాతవార్త** విజయదశమినే దసరా అంటారని విద్యార్దులకు మన పండుగల మన సాంప్రదాయాలను, సంస్కృతులను తెలియజేయాలని ఉత్తమ అవార్డు గ్రహీత చీదిరాల చెన్నయ్య తెలిపారు. దగదర్తి మండలంలోని నారాయణపురం (దక్షణమిట్ట) పాఠశాలలో శుక్రవారం ఉదయం ముందస్తు దసరా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్దులు రకరకాల వేషదారణలు వేశారు. చిన్నారులు వేసిన వేషదారణలు చూసి తల్లిదండ్రులు, ప్రజలు ఉబ్బితబ్బిబ్బయారు .అలాగే విద్యార్దులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు తుమ్మల కల్పన, అంగన్‌వాడీ వర్కర్ పి .రాజేశ్వరి, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దోషిగా బయటకు వస్తాడు



**నెల్లూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏ తప్పు చేయలేదని, కావాలనే జగన్ ఆయనను జైలుకు పంపించారని, ఏదిఏమైనా నిర్దోషిగా బయటకు వస్తాడని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని నవాబుపేట శివాలయంలో చంద్రబాబు జైలు నుండి విడుదలవ్వాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సూచనల మేరకు టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాయకుడు ఏతప్పు చేయకపోయినా సీఎం కక్షతో అక్రమ అరెస్టు చేయించాడని ఆరోపించాడు. మల్లిఖార్జున స్వామి ఆశీస్సులతో త్వరలోనే బయటకు వస్తాడని ఆయన ఆకాంక్షించాడు. వెంకటేశ్వర్లునాయుడు, కువ్వారపు నాగేశ్వరరావు, కొండ్రగుంట సురేష్, శ్రీధర్, శ్రీహరి, సుబ్రమణ్యం, ముజాహిద్, కర్ణ సన్ని, నాగూర్, తిరుపతినాయుడు, మాధవరావు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా నూతన కమిటీ నియామకం

**నెల్లూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు కొత్త నాయకులకు అవకాశం కల్పిస్తున్నట్లు అందులో భాగంగా నూతన జిల్లా కమిటీలో ఉపాధ్యక్షులుగా 7, ప్రధాన కార్యదర్శులు 4, కార్యదర్శులుగా 7, నియమిస్తున్నట్లు ఆయన శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యశ్వంత్‌సింగ్



**నెల్లూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి బీజేపీ జిల్లా నూతన కమిటీలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్‌కె యశ్వంత్‌సింగ్‌ను నియమిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయం నుండి శుక్రవారం వెలువడిన ఒక ప్రకటనలో తెలిపారు.

.ఫోటోవివరం13 కెవిఆర్ 3: సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థిక సాక్షరతా కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ వి. రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భీమా సౌకర్యాలపై అవగాహన పెంచుకోవాలి




**కోవూరు, అక్టోబర్13 ప్రభాతవార్త :** బ్యాంకింగ్ రంగానికి సంబంధించి రైతులకు ప్రయోజనాలు కల్పించే అనేక బీమా సౌకర్యాలు ఉన్నాయని, వాటిపై వారు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని ఆర్థిక సాక్షరతా కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ వి. రవిశంకర్ అన్నారు. కోవూరులోని రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా పథకం కింద కేవలం 436 రూపాయలు చెల్లించి 2 లక్షల వరకు భీమా పొందవచ్చన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద 20 రూపాయలు చెల్లించి 2 లక్షల వరకు 70 సంవత్సరాల వరకు ప్రమాదభీమా పొందవచ్చన్నారు. అదేవిధంగా సుకన్య సమృద్ధి పథకం కింద 10 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు 250 రూపాయల నుంచి లక్షా 50 వేల వరకు 14 సంవత్సరాల లోపు కట్టుకుంటే 21 సంవత్సరాల తర్వాత మొత్తం నిధులు వారి ఖాతాకు జమ అవుతాయన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత మాట్లాడుతూ రైతులు వరినార్లు తొంగరపడి పోయవద్దని సూచించారు. నీటి విడుదల చూసుకుని కాలువ కింద సాగు చేయువారు నీటిని చూసుకోవాలని కోరారు. కొత్తగా రైతు భరోసాలో దరఖాస్తు చేసుకునే వారు ఈ నెల 10వ తేది లోపు సంబంధిత ఆర్‌బీకేలలో అప్లై చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, సలహా మండలి సభ్యులు సుధీర్‌రెడ్డి, వీఏఏలు చైతన్య, రాజశేఖర్‌లు ఉన్నారు.

## బకాయిలను వెంటనే చెల్లించాలి



**కోవూరు, అక్టోబర్13 ప్రభాతవార్త :** తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద గృహాలు నిర్మించుకున్న వారికి చెల్లించాల్సిన 1300 కోట్ల బకాయిలను ఈ వైసీపీ ప్రభుత్వం నేటికీ చెల్లించలేదని జిల్లా టీడీపీ ప్ర ధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏరానపటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులం చూడం, మతం చూడం అని గొప్పలుచెప్పే ఈ ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో నిర్మించుకున్న గృహాల వారికి ఎందుకు బకాయిలు చెల్లించ లేదని ప్రశ్నించారు. వారంలో చెల్లిస్తానని ముఖ్యమంత్రి ప్రకటించినా.. నేటికీ అదోగతి లేదన్నారు. గత ప్రభుత్వ కృషి వల్ల వచ్చిన ఆదాయాలు మాత్రం తీసుకుంటున్న ఈ ప్రభుత్వం గత ప్రభుత్వంలో చెల్లించాల్సిన బకాయిలు మాత్రం చెల్లించడం లేదన్నారు. 2019వ సంవత్సరం ఎన్నికల కోడ్ వచ్చే వరకు చెల్లించాల్సిన బకాయిలను అప్పట్లోనే తెలుగుదేశం ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఈ గృహాలపై ఈ ప్రభుత్వం రెండు సార్లు తనిఖీ చేసినా అవి సక్రమంగా ఉన్నాయని అధికారులు ధృవీకరించినా నేటికీ బకాయిలు చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చెప్పిన మాటకు కట్టుబడి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## గర్భవతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, అక్టోబర్13 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గర్భవతులు, బాలింతలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో గర్భవతులకు , బాలింతలకు వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ పట్ల కూడా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అవసరమైన వారికి కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యసేవలు అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, సర్పంచ్ వై. విజయ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, అంగన్‌వాడీ కార్యకర్తలు సుభాషిణి, పెంచలమ్మ, లలిత, రామమ్మ, తదితరులు ఉన్నారు.

## ఆటోక్యాడ్ సాఫ్ట్‌వేర్‌పై అవగాహన పెంచుకోవాలి

**కోవూరు, అక్టోబర్13 ప్రభాతవార్త :** మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ విభాగంలో ఉన్న క్యాంపో సెట్‌లో ఆటో క్యాడ్‌పై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్ కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఆటోక్యాడ్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. మెకానికల్ విభాగాధిపతి పి. కుమార్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## రీ సర్వే పారదర్శకంగా ఉండాలి

**కోవూరు, అక్టోబర్13 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ప్రస్తుతం చేస్తున్న జగనన్న భూహక్కు- భూరక్ష కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ ఎం. పద్మజ పేర్కొన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ సచివాలయంలో శుక్రవారం ఆమె ఈ రీసర్వేకు సంబంధించి పలు రికార్డులు పరిశీలించారు. రైతులు కూడా ఈ కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు ఉన్నారు.

## స్పెషలిస్టు డాక్టర్లచే వైద్యపరీక్షలు



**బుచ్చి అక్టోబర్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఇస్కపాళెం మజరా పోలినాయుడు చెరువులో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ పెంచలశ్యామ్ మాట్లాడుతు ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని చెప్పారు. వాలింటర్లు పూర్తి స్దాయిలో సర్వే చేసి అనారోగ్య వంతులను గుర్తించగా స్పెషలిస్టు డాక్టర్లచే వారికి వైద్య పరీక్షలు చేయించినట్లు ఆయన చెప్పారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా పరీక్షలు వైద్యం అందించనున్నట్లు పేర్కున్నారు. అనంతరం వైసిపి నాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన అది ఒక అద్బుతమని అన్నారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రతి ఇంటిని సర్వే చేయించి అనారోగ్య వంతులను గుర్తించి వారికి స్పెషలిస్టు డాక్టర్ల చేత వైద్యం చేయించి వారికి ఉచితంగా మందులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని అన్నారు. ప్రజలకు రక్తపరీక్షలు, బిపి పరీక్షలు, షుగర్ పరీక్షలు, బాలింతలకు, గర్బవతులకు పరీక్షలు, ఇసిజి ఇన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఇవ్వడం చాలా గొప్పవిషయమని అన్నారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో తమ గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యాశిబిరానికి విశేష స్పందన లభించిందని అన్నారు. గ్రామసర్పంచ్ ఈగ సిద్దయ్య, పంచాయితీ సెక్రటరీ కావేరి, మెడికల్ ఆఫీసర్ అహ్మద్ భాషా, ఇఒపిఆర్‌డి రాంమోహన్ స్పెషలిస్టు డాక్టర్లు, సచివాలయం సిబ్బంది, వాలింటర్లు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## జైలులో చంద్రబాబుకు సౌకర్యాలు నిల్



**కోవూరు, అక్టోబర్13 ప్రభాతవార్త :** ఒక వైపు కోర్టు ఆదేశించినా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జైలులో ఆశించిన మేర సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకపోయినా కుట్ర పూరితంగానే చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని ప్రభుత్వ వైద్యులు పరిశీలించి నివేదికను జైలర్‌కు అందించారే తప్ప చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులకు అందజేయలేదన్నారు. జైలులోనే ముఖ్యమంత్రిని అంతమొందించాలనే పన్నాగంతో ప్రభుత్వం ఈ కుయుక్తులు పన్నుతుందన్నారు. చంద్రబాబుకు ఏ విధమైన హాని జరిగినా అందుకు ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ఆరోగ్య బులిటెన్‌ను వైద్యులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందించేలా దృష్టి పెట్టాలన్నారు. ప్రజల్లో టీడీపీకి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేకే ప్రభుత్వం ఇటువంటి కుటిల ప్రయత్నాలను చేస్తుందన్నారు. త్వరలో చంద్రబాబు కడిగిన ముత్యంలా జైలు నుంచి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని మానిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించే భాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకుంటారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నేతలు అశోక్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, నాగరాజు, కృష్ణచైతన్య, షేక్ వాహిద్, జహంగీర్, ఆదిశేషారెడ్డి, కృష్ణప్రసాద్, నాగరాజు, వెంకటేశ్వర్లు, బాలరవి,, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ పెం చలయ్య, విజయ్‌బాబు, మురళి, టవికుమార్, సాధిక్, మాజీ , గోవిందు, విజయ్‌బాబు,, మసూద్, ఫిరోజ్, ఉన్నారు.

## 6 గంటల పాటు నేడు విద్యుత్ కోత



**కోవూరు, అక్టోబర్13 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి 2 గంటల వరకు కోవూరులోని 33 కేవీ లైన్ ఇంటర్‌లింక్ లైన్ వర్క్ కార్యక్రమాలు చేపడుతున్న దృష్ట్యా వివిధ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో డీఈ సతీష్ తెలిపారు. ప్రజలుపై సమయాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, దీనిని గమనించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు ట్రాన్స్‌కో పరిధిలోని కోవూరుమండలంపాంతంలో 6 గంటలపాటు విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## పాలించటం చేతకాని జగన్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదు




**నెల్లూరు, అక్టోబరు13 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర ప్రజలకు పాలించటం చేతకాని జగన్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి షేక్.ఆలియా పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక ఆపార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు జగన్ నిత్యం తమ పార్టీ అదినేత పవన్‌కళ్యాణ్ జపం చేస్తూ కాలం వెల్లదీస్తున్నారని, ప్రజల్లో తమకు వస్తున్న ఆదరణ చూసి వైకాపా నేతలు ఖంగు తింటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా 20 స్థానాలు సాధించటం కూడా కష్టమేనని, తమ అదినేత పవన్ ముఖ్యమంత్రి కావటం తద్యమన్నారు. ఇప్పటికైనా జగన్ ప్రజా వ్యతిరేఖ విధానాలను నిలిపివేయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు మంజులమ్మ, సునంద, సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో తల్లిబిడ్డలు ఆరోగ్యం




**బుచ్చి అక్టోబర్ 13 ప్రభాతవార్త** పౌష్టికాహారంతో తల్లిబిడ్డల ఆరోగ్యంగా ఉంటారని సూపర్‌వైజర్ శకుంతల తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఇస్కపాళెం పంచాయితీలోని పోలినాయుడు చెరువులో గ్రామంలో గ్రామ సర్పంచ్ ఈగ సిద్దయ్య అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలోని పౌష్టికాహార స్టాల్స్ ప్రదర్శనను ఎంపిడిఒ పెంచలశ్యామ్ , వైసిపినాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి ప్రారంభించిన సందర్బంగా మాట్లాడుతు ప్రభుత్వం గర్బవతులకోసం, తల్లి బిడ్డ కోసం ఐసిడిఎస్ శాఖ ద్వారా ఎంతో విలువైన పౌష్టికాహారం అందిస్తుందని దానిని సద్వినియోగంచేసుకోవాలని ఆమె సూచించారు. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా బాలామృతం, పోషక బియ్యం అందివడం జరుగుతుందని చెప్పారు. అంగన్ వాడీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు తల్లులు, గర్బవతులు, బిడ్డలను వారి ఆరోగ్యాన్ని పరిశీలిస్తుండాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రాంమోహన్, డాక్టర్ అహ్మద్‌భాషా, పంచాయితీ సెక్రటరీ కావేరి అంగన్‌వాడీ కార్యకర్తలు అనిత, శైలజా, చెంచమ్మ, సుభాషిణి, ఎంఎస్‌కె స్వప్న తదితరులు పాల్గోన్నారు.

## ఒంటరిగా పోటీ చేసే దమ్ము, ధైర్యం చంద్రబాబుకు, పవన్‌కళ్యాణ్‌కు లేదు



**కావలి, అక్టోబరు 13 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో పొత్తులు పెట్టుకోకుండా ఒంటరిగా పోటీ చేసే దమ్ము, ధైర్యం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్‌కు కానీ, లెక్కలో వేసుకోలేని కమ్యూనిస్టు పార్టీలకు లేదని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 9వ వార్డు అరటితోట వద్ద వున్న అర్బన్ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి ఆరోగ్య సమస్యలు గురించి తెలుసుకున్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని పరిశీలించారు. బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. పేద వారికి జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా ఎక్కడ మంచి జరుగుతుందోనని ఓర్వలేని టిడిపి నాయకులు ప్రతి పనికి అడ్డుతగులుతున్నారని విమర్శించారు. కావలి పట్టణంలో పేద వారికి ఒకే ప్రదేశంలో 8 వేల ఇళ్లు ఇస్తుంటే వాటికి కూడా టిడిపి నాయకులు అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారన్నారు. అయినా కూడా ఎక్కడ కూడా వెనుకడుగు వేయకుండా 8 వేల ఇళ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి ఎన్నో మంచి పనులు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని తెలిపారు. నా వల్ల మంచి జరిగి వుంటే నన్ను ఆశీర్వదించాలని కోరారు. త్వరలో ప్రజల వద్దకు సియం జగన్మోహన్‌రెడ్డి వస్తున్నారన్నారు. ప్రజలలోకి వచ్చే దమ్ము, ధైర్యం నారా చంద్రబాబునాయుడుకు లేదన్నారు. రానున్న ఎన్నికలలో పేదలకు, పెత్తందార్లకు జరుగుతున్న సమరమని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెప్పడం కూడా మనం చూస్తున్నామన్నారు. కావలి త్వరలో కనకపట్నం కాబోతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ముఖ్యమని అందుకే సియం జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టి ఇంటింటికి వైద్యం అందిస్తున్నారన్నారు. ముసునూరు టోల్‌ప్లాజా వద్ద 5 ఎకరాల స్థలం ఇచ్చి వైద్యశాలను కూడా నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డియంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, కావలి పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు కనమర్లపూడి వెంకట నారాయణ, జనిగర్ల మహేంద్ర యాదవ్, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, పందిటి కామరాజు, తిరివీధి ప్రసాద్, షాహుల్ హమీద్, అనూరాధ, వడ్లమూడి వెంకటేశ్వర్లు, దేగా రామయ్యయాదవ్, గుర్రం వెంకటేశ్వర్లు(జివి), డాక్టర్ వెంకారెడ్డి, షేక్ నాయబ్ రసూల్, వైద్యులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సిల్వర్‌ఓక్స్‌లో ముందస్తు దసరా వేడుకలు



**నెల్లూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక పార్థసారది నగర్‌లోని సద్గురు సిల్వర్‌ఓక్స్ సిబిఎస్ఈ పాఠశాలలో శుక్రవారం ముందస్తు దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ షణ్ముఖ ఆచారి, వెంకటాద్రి మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాలు తెలియజేయ్యాలనే ఉదేశ్యంతో నేడు ముందస్తు దసరా సంబరాలు నిర్వహించటం జరిగిందన్నారు. పూర్వీకుల ఆచారాలు, భావి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం 108మంది విద్యార్థులు అమ్మవారి అలంకారంతో, కమల ఆకారంతో ప్రదర్శించిన ప్రదర్శలను అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు బతుకమ్మను ఏర్పాటుచేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుకుదాదాస్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కప్పిరకి ప్రాణహాని ఉంది



**నెల్లూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులు, అతని కుటుంబానికి ప్రాణహాని ఉందని అతనికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డిలు మాట్లాడుతూ గత మూడురోజులుగా సంతపేటలోని కప్పిర ఇంటిముందు అజ్ఞాత వ్యక్తులు సంచరిస్తున్నారని, వారు చుట్టుపక్కల ఇళ్ళకి వెళ్ళి వాళ్ళు గంజాయి అమ్ముతున్నారని అడుగుతూ వారిని రెచ్చగొడుతున్నారని తెలిపారు. శ్రీనివాసులు గత 40ఏళ్ళుగా రాజకీయాల్లో ఉన్నారని, స్థానికంగా ప్రజల మన్ననలు పొందుతున్న మనిషన్నారు. అజ్ఞాత వ్యక్తులు తిరుగుతున్న సీసీ ఫుటేజీ తమ దగ్గర ఉందని, దాని ఆధారంగా పోలీసులు ఈ విషయంపై విచారణ చేసి ఆయనని రక్షించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. గతంలో ఆనం వెంకటరమణారెడ్డి కూడా ఇదే అనుమానం వ్యక్తం చేశాడని, కొద్దిరోజుల్లోనే ఆయనపై దాడికి ప్రయత్నం జరిగిందని, దేవుడు దయవల్ల తప్పించుకున్నాడన్నారు. టీడీపీ నేతలపై పీడి యాక్ట్‌లు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, గుంటూరు, నిన్న నెల్లూరులో సమీపై పీడియాక్ట్ నేడు కప్పిర శ్రీనివాసులపై పోలీసులు నమోదు చేసేందుకు సిద్ధం అవుతున్నారనే విషయం వెలుగుచూస్తోందని వాస్తవానికి అదే జరిగితే వైసీపీ నేతలు మాటలు విని అత్యుత్సాహంతో కొంతమంది పోలీసులు చేస్తున్న అరాచకాలకు కోర్టు బోను ఎక్కడమే కాకుండా, ఉద్యోగాలను కోల్పోవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. అధికార పార్టీ నేతలు చెప్పారని ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెడితే పోలీసులు ప్రతిఫలం అనుభవించవల్సి వస్తుందన్నారు. ఏ ఒక్క పోలీసు కూడా వైసీపీ పార్టీ నేతల కాళ్ళ వద్ద మీ భవిష్యత్తుని పెట్టి అంధకారం చేసుకోవద్దన్నారు. దాడులు, కేసులు నమోదు చేయించడం, హత్యలకు ఉసికొల్పడం సరికాదని ఇదే కొనసాగితే రానున్నది తమ పార్టీయేనని ఆదే మంచి సాంప్రదాయం అని అనుకుంటే అలాగే కొనసాగితే ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలకి కూడా తీవ్ర నష్టమన్నారు. అభివృద్ధిని మరచి టీడీపీలో బలవంతులైన కార్యకర్తలని కేసుల్లో ఇరికించేందుకు వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. రెక్కీ జరిగిందని వారు పోలీసులా లేక వైసీపీ గూండాల అనే విషయం అర్థం కావడంలేదని, ఈ విషయాలు ఎస్పీ కూడా తెలుసా అనే సందేహాలను వెలిబుచ్చారు. అనిల్ ప్రోద్బలంతో పోలీసులు పీడియాక్ట్ పేడితే పోరాటాలు తప్పవన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కప్పిర శ్రీనివాసులకి రక్షణ ఇచ్చారని శ్రీనివాసులురెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల మధు, పిట్టి సత్యనాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధులు పఠాన్ సాబిర్‌ఖాన్, కువ్వారపు బాలాజీ, మదన్‌కుమార్, నన్నేసాహెబ్, కనపర్తి గంగాధర్‌తదితరులు పాల్గొన్నారు.

## రేపటినుండి శ్రీ బద్రకాళీ అమ్మవారి మహోత్సవాలు



కలిగిరి, అక్టోబర్13, ప్రభాతవార్త; దశరా వేడుకలను పురస్కరించుకొని కలిగిరి మండలం తెల్లపాడులో వెల సి ఉన్న శ్రీ బద్రకాళీ అమ్మవారి నవరాత్రి వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆల య ధర్మకర్త జూపల్లి వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. దశరా శరన్నవరాత్రులలో బాగంగా అమ్మ వారు ప్రతిరోజూ వివిధరూపాలలో అలంకరణలతో బక్తులకు దర్శనం ఇస్తుంటారన్నారు. ఇందులో 15వతేదీ ఆదివారం శ్రీ బాలా త్రిపుర సుందరిగా,16 సోమవారం గాయత్రీదేవిగా,17 మంగళవారం శ్రీ లలి త త్రిపుర సుందరిగా,18 బుదవారం సరస్వతీ దేవి గా,19గురువారం అన్న పూర్ణాదేవిగా,20 శుక్రవా రం శ్రీమహాలక్ష్మీ దేవిగా 21శనివారం రాజరాజేశ్వరీ దేవిగా,22 ఆదివారం దుర్గాదేవిగాబక్తులకు వివిధ రూ పాలలో దర్శన మిస్తారన్నారు.23వతేదీ సోమవారం ప్రాతఃకాలమున మహర్నవమిసందర్భంగా మహి షాసుర మర్దిని అలంకారము,సాయంత్రం బద్రకాళీ దేవిగా అలంకరించి శింహవాహనంపై గ్రామోత్సోహంనిర్వహించబడుతుందన్నారు.శరన్నవరాత్రులురోజుల్లో ప్రతి రోజూ ప్రాతఃకాలమున పంచామృతస్థాపన అబిషేకాలు సాయంత్రం అమ్మవారికిప్రత్యేక కుంకుమ అర్చను నిర్వహించబడుతాయన్నారు.ఈ నవరాత్రుల్లో ప్రతిఒక్కరూ పాల్గొని అమ్మవారి కృపకు పాతృలు కాగలరని దేవస్థాన ప్రదాన అర్చకులు నారాయణం రమణ దీక్షితులు తెలిపారు.

## సెజ్‌తో వేలాది ఉద్యోగాలు



**నెల్లూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్లలో ఆనాటి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సీఎం చంద్రబాబునాయుడు, మాజీమంత్రి పొంగూరు నారాయణలు కొన్ని వేలమందికి ఉద్యోగావకాశాల కోసం రూ. 50కోట్లు పరిహారం అందించి, 562 ఎకరాలు భూమిని సేకరించి, పారిశ్రామిక సెజ్ ఏర్పాటు చేయాలనుకున్నారని దానిని ఈ వైసీపీ ప్రభుత్వం అడ్డుకోవడంతో సుమారు 50వేల ఉద్యోగాలు యువతకు అందకుండాపోయాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం రూరల్ నియోజకవర్గంలోని ఆమంచర్లలో చంద్రబాబుకి మద్ధతుగా సంఘీభావ సదస్సును కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఆమంచర్లలో గత నాలుగేళ్ళుగా అటవీశాఖ అధికారులు పారిశ్రామిక సెజ్‌ను వివాదంలోకి నెట్టారన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు అధికార పార్టీ ఎమ్మెల్యేగా దివంగత నేత ఆనాటి పరిశ్రమల శాఖామంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి సహాయ సహకారాలతో మంత్రుల నుండి అధికారుల వరకు నేను కాళ్ళు అరిగేలా తిరిగినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఏదిఏమైనా రాబోయేది టీడీపీయేనని చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పారిశ్రామిక సెజ్‌ని ప్రారంభించి నిరుద్యోగ యువతకు దాదాపు 50వేల ఉద్యోగాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పముజుల ప్రదీప్, మలినేని వేణునాయుడు, వాకా వెంకటేశ్వర్లు, దాసరి అశోక్‌నాయుడు, అల్లాబక్షు, కందుకూరు వెంకటరమణమ్మ, సాదినేని హనుమాయమ్మ, నెట్టెం చిరంజీవి నాయుడు, పూనూరు ప్రవీణ్‌కుమార్, వేమినేని మురళి, నంబూరు వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల వద్దకే వైద్యం



**కోవూరు, అక్టోబర్13 ప్రభాతవార్త** : వైద్యం కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా వారి చెంతకే వైద్యసేవలు అందించేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంతో ప్రజల ఆరోగ్యానికి రక్ష అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించే దిశగా ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు ముఖ్యంగా ప్రతి ఇంటిలో అనారోగ్య సమస్యలు తెలుసుకుని మెరుగైన చికిత్స అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలను ఐదు దశల్లో ఉచితంగా ఏడు రకాల పరీక్షలు నిర్వహించి ఈ ఆరోగ్య సురక్ష ద్వారా వారికి మెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు సుధా కర్, సర్పంచ్ విజయ పలు సూచనలు చేశారు. ఈ శిబిరాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. మండల ప్రచార విభాగం అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్, ఎంపీ డీవో శ్రీహరిలు ఉన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించం



**కావలి, అక్టోబరు 13 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాలేపాటి మాట్లాడారు. చంద్రబాబునాయుడు ఆరోగ్యం పట్ల రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసి కూడా జైలు అధికారులు వైద్యాధికారులకు సమాచారం ఇవ్వకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారన్నారు. వైద్యాధికారులు విడుదల చేయాల్సిన హెల్త్ బులిటెన్‌ను జైలు సూపరింటెండెంట్ ఎలా విడుదల చేస్తారని ప్రశ్నించారు. ఒక సాధారణ వ్యక్తికి ఇవ్వాల్సిన సౌకర్యాలు కూడా చంద్రబాబుకు కల్పించడం లేదని విమర్శించారు. చంద్రబాబు పట్ల నిర్లక్ష్యం వహిస్తే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఊరుకోరని జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేంత వరకు నిద్రపోరని హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, జిల్లా అధికార ప్రతినిధి ఏగూరి చంద్రశేఖర్, రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, నియోజకవర్గ లీగల్ సెల్ అధికార ప్రతినిధి గొట్టిపాటి మనోరమ, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట రమేష్, రూరల్ మండల రైతు విభాగం అధ్యక్షులు పులి సుధాకర్, వార్డు ఇన్‌చార్జ్‌లు శానం హరి, మంచాల ప్రసాద్, నాయకులు పులిమి భాస్కర్‌రెడ్డి, పేరం రవిబాబు, పెనుగొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలపై అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవు



**చేజర్ల, అక్టోబర్13, ప్రభాతవార్త:**ప్రజలు ఇచ్చిన జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలపై అధికారులు అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవని ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి కరుణకుమారి హెచ్చరించారు. శుక్రవారం చేజర్ల మండలంలో ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట ఎర్రబెల్లిగ్రామంలో జరుగుతున్న రీసర్వేను పరిశీలించారు. చేజర్లలో ఉన్న గ్రామ సచివాలయంలో పలు రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. తహసిల్దార్ కార్యాలయంలో రీసర్వేపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ కరుణకుమారి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ఇటీవల వివిధరకాల సమ స్యలతో ప్రజలు అందజేసిన అర్జీలను వెంటనే పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరచాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అందిన అర్జీలను గడువులోపు పరిష్కరించాలన్నారు. లేకపోతే అందుకు గల కారణాలను దరఖాస్తుదారునికి చెప్పాలన్నారు. గడువు తర్వాత ప్రతి ప్రతి అర్జీని పరిశిలించి తీసుకున్న చర్యలపై సమీక్షించాలన్నారు. ఏ అర్జీదారుడైనా తమసమస్యను పరిష్కరించలేదని తమదగ్గరకు రాలేదని చెబితే సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేస్తారన్నారు. సమస్యల పరిష్కారానికి కిందిస్థాయి సిబ్బంది అధికారులకు పూర్తిసహకారం అందించాలన్నారు. మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. పిఒఎల్‌ఆర్‌ను సక్రమంగా నిర్వహించి పకడ్బందీగా గ్రామాల్లో రీసర్వే చేపట్టాలన్నారు. గ్రామాల్లో రీసర్వే పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు దండోరా వేయించాలన్నారు. రీసర్వేలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ పి.కృష్ణ, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాందీ షాపులను జనావాసాలకు దూరంగా తరలించండి

రాపూరు, అక్టోబరు13ప్రభాతవార్త ప్రజలకు ఇబ్బందిగా వున్న బ్రాందీ షాపులను జనావాసాలకు దూరంగా తరలించాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య శుక్రవారం రాపూరు తహశిల్దార్ ప్రసాదక్ వినతి పత్రం సమర్పించాడు. ఈ సందర్బంగా ఆయన తహశిల్దార్‌తో మాట్లాడుతూ రాపూరు నుండి కోటూరుపాడు గ్రామానికి వెల్లే దారిలో వున్న దళితవాడకు అనుకోని వున్న రెండు మద్యం దుకాణాలను గతంలో అనేక మార్లు ఎమ్మార్పిఎస్ ద్వారా విన్నవించుకోవడంజరిగిందన్నారు. ప్రస్తుతం దుకాణాలను రెన్యువల్ చేస్తున్న కారణంగా అ అనుమతులు రద్దు చేసి ఈ దుకాణాలనుజనావాసాలకు దూరంగా తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మద్యం దుకాణాలకు పక్కనే వున్న దళితవాడలో ప్రతి నిత్యం ఇక్కడకు వచ్చే మందు బాబుల గోడవలతో మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఈ షాపులనువేరే చోటికి తరలించాలని కోరారు. ఈయన వెంట ఎమ్మార్పిఎస్ మండల ఆధ్యక్షుడు మద్దూరి శ్రీనివాసులు, మహిళానాయకురాలు నల్లగళ్ల రేణుక, పలువురు ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు వున్నారు.

## ముద్దుమూడిలో టి.డి.పి సమావేశం

**మనుబోలు, అక్టోబర్13, ప్రభాతవార్తః**జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడ్ని స్కిల్ డవలప్ మెంటు కేసులో అనవసరంగ జైలుకు పంపారని ఇందుకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని రాష్ట్ర ఆపార్టీ ప్యాలెట్‌బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హెచ్చరించారు.మండలంలోని చురుకుముడి పంచాయతీ ముద్దుమూడి గ్రామంలో శుక్రవారం రైతు సాదికార కుటుంబసారథుల ఎంపిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చంద్రబాబునాయుడు స్కిల్ డవలప్‌మెంట్‌ద్వార రెండు లక్షల పద్నాలుగుమంది విద్యార్థులకు చేయూతనిస్తే 3వేల కోట్లు అవినీతి ఆరోపణలు చేయడం దారుణమన్నారు.తమ ప్రభుత్వం హయాంల సోమశిల,పెన్నాడెల్టా,తెలుగుగంగ కింద 2.85వేల ఎకరాల పంటలు పండించామని గుర్తుచేశారు.తెలుగుగంగ కింద 1.47టి.ఎం.సిల సాగునీటి హక్కును,1.50టి.ఎం.సిల వున్న హక్కును 2.50పెంచి రైతు లకు ఒక టి.ఎం.సి అదనంగ నీటిహక్కు కల్పించామని తెలిపారు.అప్పట్లో జాక్క వెంకయ్య సలహాతో సోమశిలలో 25టి.ఎం.సిల డెడ్ స్టోరేజ్‌నీరు వున్నా పంటలను పండించినట్లు గుర్తుచేశారు.ఇపుడు కనుపూరు కాలువకింద ఐ.ఒ.బి సమావేశంలో చెప్పినవిదంగ 50శాతం నీటిని ఇవ్వలేని పరిస్తితులలో ప్రభుత్వం వుందని ఆయన ఆరోపించారు.రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇందుకు భాధ్యత వహించాలని విమర్శించారు.బండేపల్లి లింక్ కాలువ పనులు జరగకుండ తాను నిధులు తీసుకున్నట్లు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అప్పట్లో ఆరోపణ లు చేశారని తెలిపారు.మేడా మల్లికార్జునరెడ్డి కంపినీని అప్పట్లో తరిమేసి ఇపుడు మరలా ఎలక్షన్ దగ్గరపడడంతో బండేపల్లి లింకుకాలువ పనులు చేసేందుకు కాకాణి ప్రయత్నిస్తున్నాడని తెలిపారు.నారా చంద్రబాబునాయుడి ఆరోగ్యం క్షీణిస్తున్నందున కోర్టు దృష్టికి తీసుకుపోయి బెయిల్ వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్టు సోమిరెడ్డి తెలిపారు.చంద్రబాబు సతీమణి భువనేశ్వరి రాజమండ్రిలోనే వుండి చంద్రబాబు నాయుడికోసం శ్రమిస్తున్నారని తెలిపారు.ఈసందర్బంగ సమావేశంలో రోజుకు నాలుగు గంటలుకూడా కరంటు ఇవ్వడంలేదని ముద్దుమూడిలో హెల్పర్ లేదని రాష్ట్ర వ్యవసాయ మంత్రిపై ఆయన విమర్శలు గుప్పించాడు.ఈకార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి,కనుపూరు కాలువ కమిటి మాజీ చైర్మన్ వర్ధినేని మస్తాన్‌నాయుడు,జిల్లా కార్యదర్శి పొన్నూరి రామకృష్ణయ్య,పార్టీ నాయకుడు మెడిచర్ల వెంకటరమ ణారెడ్డి ,కరియావుల మధునాయుడు,సాని వెంకటరమణయ్య,కడియాల సునీల్,సర్వేపల్లి శివకుమార్, మోమిడి ప్రసాద్‌శివుడు రాజాగౌడ్,చల్లగిరి చిట్టిబాబు,చల్లగిరి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి కోనలో ఆధిలక్ష్మీ దేవికి శరన్నవరాత్రోత్సవాలు



పెంచలకోన(రాపూరు),అక్టోబరు13ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచల కోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీఆదిలక్ష్మీ అమ్మవారికి అక్టోబరు 15 ఆదివారం నుండి శరన్నవరాత్రోత్స వాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఇఓ కోవూరుజనార్ధన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఇందులో బాగంగా 15వ తేది అమ్మవారికి సౌభాగ్యలక్ష్మీ అలంకారం, 16వ తేదిసోమవారం ఆదిలక్ష్మీ అ లంకారం, 17వ తేది మంగళవారం ధాన్యలక్ష్మీ ఆలంకారం, 18వ తేది బుదవారం ధైర్యలక్ష్మీఆలంకారం,19వ తేది గురువారం గజలక్ష్మీ ఆలంకారం, 20 వ తేది శుక్రవారం సంతానలక్ష్మీ ఆలంకారం, 21వ తేది శనివారం విద్యాలక్ష్మీ ఆలంకారం, 22వ తేది ఆదివారం విజయలక్ష్మీ ఆలంకారం,23వ తేది సోమవారం ధనలక్ష్మీ ఆలంకారం,నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే నవరాత్రులలో ప్రతి రోజు స్వామి,అమ్మవార్లకు స్నపన తిరుమంజనం(అభిషేకం),కుంకుమార్చన తదితర కార్యక్రమాలు ప్రతి నిత్యం వుంటాయన్నారు. 24వ తేది విజయధశమి సందర్భంగా ఉదయం 4 గంటలకు అభిషేకం, ఉదయం 8.30 గంటలకు అశ్వవాహన సేవ, పారువేట, 9 గంటలకు శమిపత్ర పూజ,ఉదయం 11 గంటలకు కళ్యాణం సాయంత్రం 6 గంటలకు గోనుపల్లి గ్రామంలో అశ్వ వాహన సేవ, పారువేటకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## 15వ తేది నుండి వాసవీ మాతకు దశరా ఉత్సవాలు



**రాపూరు,అక్టోబరు13ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో ఈ నెల 15వ తేది ఆదివారంనుండి దశరా ఉత్స వాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఇందులో బాగంగా 15 వ తేది అమ్మవారికి కన్యకా పరమేశ్వరీ దేవి ఆలంకారం, 16వ తేది బాల త్రిపురా సుందరీ దేవి ఆలంకారం, 17వ తేది అన్నపూర్ణా దేవిఆలంకారం, 18వ తేది పార్వతీ దేవి ఆలంకారం ,19వ తేది గాయత్రీ దేవి ఆలంకారం,20వ తేది ధనలక్ష్మీ ఆలంకారం,21వ తేది సరస్వతీ దేవి ఆలంకారం, 22వ తేది దుర్గా దేవి ఆలంకారం, 23వ తేది మహిషాసుర మర్ధినీ దేవి ఆలంకారం,24వ తేది విజయలక్ష్మీ దేవి ఆలంకారం నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ కోల్లు మధుసూధన్ రావు తెలిపారు. అలాగేదశారా ఉత్స వాలలో ప్రతి రోజు అమ్మవారికి పూలాంగి సేవ, కుంకుమార్చన,లలితా పారాయణం, దేవి ఖడ్గమాలకార్యక్రమాలు వుంటాయని చెప్పారు.

## నేటి నుంచే దశరా సెలవులు

**మనుబోలు, అక్టోబర్13, ప్రభాతవార్తః**నేడు శనివారంనుంచి ప్రభుత్వం,ప్రవేటు విద్యాసంస్తలకు రాష్ట్ర ప్రభుత్వం సెవవులు ప్రకటించింది. అక్టోబర్14నుంచి 24వరకు ప్రభత్వ పాఠశాలలు,కాలేజీలు,హాస్టల్లకు సెలవులు ఇచ్చారు.అక్టోబర్ 25వతేదీన పాఠశాలలు పునఃప్రారంభ మవుతాయని ఎం.ఇ.ఒ శేషాద్రివాసు తెలిపారు.

## రాష్టస్దాయి పోటీలకు ఎంపికైన రామచంద్రాపురం గురుకుల పాఠశాల విద్యార్ధులు



బుచ్చి అక్టోబర్ 13 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రామచంద్రాపురం గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైయ్యారు. స్కూల్‌గేమ్స్ పెడరేషన్ వారిచే రామచంద్రాపురం కళాశాల మరియు పాఠశాల బాలికలు 13 మంది ఎంపికైనట్లు కె. జయలక్ష్మీ తెలిపారు.ఈక్రీడల్లో త్రోబాల్ అండర్ 17 జూనియర్లు పి సంధ్య, యోగాలో పదవ తరగతి స్పందన,అంజలి, మరియు భూమిక, అండర్ 14 కరాటీలో 6 మంది ప్రవల్లిక,లావణ్య, అఖిలగీత, మంజూష, అండర్ 14 కరాటీలో 6 మంది ప్రవల్లిక లావణ్య, అఖిల, గీత,మంజూషా ఎంపికయ్యారు అండర్ 14 మూగంలో వర్షిత, వాలీబాల్ అండర్ 17 సోనియా, కబడ్డీ జూనియర్ వైష్ణవి, శ్రావణి,అండర్ 17విభాగంలో ఎంపికైటన్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈక్రీడల్లో పిజకల్ డైరక్టర్ సుహాసిని,పిఇటి కుమారి, ఎన్ కుసుమ, విద్యార్ధులను ఎంపిక చేయడంలో వాళ్ల బాగా కృషి చేశారని వారిని అభినందించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 13,ప్రభాతవార్త** నగరంలోని వేదాయపాలెం వెంకటాచలం రైల్వే స్టేషన్ సమీపంలో సుమారు 30 సంవత్సరాల మగ వ్యక్తి మృతి చెందాడని సమాచారంతో సంఘటనకు చేరుకున్న రైల్వే పోలీసులు గుర్తు తెలియని వ్యక్తి మృతి అనే కోణం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ హరిచందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మృతుడు పట్టాలు దాటుతున్న సమయంలో గుర్తు తెలియని రైలు ఢీకొనడంతోనే కలిగిన గాయాలు వల్ల మృతిచెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని శవ పంచనామా కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు స్కైబ్లూ కలర్ షర్ట్, బ్లూజీన్స్ ఫ్యాంట్ ధరించినట్లు మృతుడు ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని తెలిపారు.

## నేతాజి పబ్లిక్‌స్కూల్‌లో విజయదశిమి ముందస్తు వేడుకలు



**బుచ్చి అక్టోబర్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని నేతాజి పబ్లిక్‌స్కూల్‌లో ముందస్తు విజ యదశిమి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కరస్పాండెంట్ ఎస్.లక్ష్మీ విద్యార్థులకు విజయదశమి యొక్క విశిష్టత గు రించి వివరించారు. మన పండుగలు సాంప్రదాయాలు,సాంస్కృతి క కార్యక్రమాలు గురించి వాటి విశిష్టత గురించి తెలియజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.